మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
శుక్రవారం 22 డిసెంబరు 2023 పేజీలు 8

## పార్లమెంట్ ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ కే.సీతారామారావు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** రానున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ కే. సీతారామారావు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్

మిగతా 2లో

## రాహుల్ గాంధీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు

**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** పార్లమెంటు నుంచి బహిష్కరించబడిన కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి ఎంపీలు ఉపరాష్ట్రపతిని అవహేళన చేస్తూ పార్లమెంటు వెలుపల చేసిన విన్యాసాలను కాంగ్రెస్ నాయకుడు పార్లమెంట్ మెంబర్ రాహుల్ గాంధీ తన సెల్ ఫోన్‌లో వీడియో తీయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు అన్నారు. సంఘటనను నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బాలరాజు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో అఘాయిత్యానికి పాల్పడిన అంశంపై ఎంక్వయిరీ చేసి నిజా నిజాలు బయటపడితే దాని వెనకాల ఉన్న వారు ఎవరన్నది దేశ ప్రజలకు తెలుస్తుందని కాంగ్రెస్ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని

మిగతా 2లో



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి సిద్ధం చేయాలి

### - కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద అర్హత ఉన్న దరఖాస్తులన్నింటికి సంబంధిత శాసనసభ్యుల సమ్మతి తీసుకొని చెక్కుల పంపిణీకి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తహశీల్దారులను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి తహసిల్దారులు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, అదేవిధంగా ఇసుక అక్రమ రవాణా ద్వారా వచ్చిన జరిమానాలను తక్షణమే డీడీల రూపంలో చెల్లించాలని ఆదేశించారు. ప్రజావాణి కింద స్వీకరించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. వివిధ రకాల ధ్రువపత్రాల జారీ కొచ్చిన దరఖాస్తులను సైతం తహసిల్దారులు త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ కింద 60 రోజులకు మించి పెండింగ్ లో ఉన్న వాటిపై దృష్టి సారించి చెక్కుల పంపిణీకి చర్యలు చేపట్టాలని, ముందుగా శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి చెక్కులను సిద్ధం చేయాలని అన్నారు. ధరణి కింద జిఎల్ఎం, సక్సేషన్ తదితర దరఖాస్తులన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఆధార్ అప్డేషన్ విషయంలో ప్రజలు ఆధార్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నందున తహసిల్దార్లు వారి పరిధిలో డీలర్లతో సమావేశం నిర్వహించి దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని, తక్షణమే ఈ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదన్న విషయాలను వారికి తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా తహసిల్దార్ల వద్ద ఉన్న అన్ని రకాల పారాలను ఈ నెల 25 నాటికి పరిష్కరించాలని, ముఖ్యంగా ఇప్పటివరకు ప్రక్రియ మొదలుపెట్టని ఫారాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలన్నారు.

మిగతా 2లో

## పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిది లో జరిగిన శాసనసభ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు వివిధ మాధ్యమాల ద్వారా జిల్లా యంత్రాంగానికి, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరించిన ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎన్ఐసీ సమావేశం మందిరంలో శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా పాత్రికేయులతో ఆయన తేనీటి విందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వాటి నుంచి నవంబర్ 30వ తేదీన పోలింగ్, ఈనెల 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి పాత్రికేయుల సహాయ సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని నాగర్ కర్నూల్ అచ్చంపేట కొల్లాపూర్ మూడు నియోజకవర్గాల పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి ప్రజలకు సరైన సమాచారంతో తమ మాధ్యమాల ద్వారా అనుసంధానంగా వ్యవహరిస్తూ ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధికారుల నుండి ఎం.సి.ఎం.సి.మీడియా సెంటర్ నుండి ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు వివిధ ప్రాంతాల్లో జరిగే వివిధ అంశాల సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు చేరవేసిన ప్రతి పాత్రికేయునికి పేరుపేరునా ఆయన అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఇదే స్ఫూర్తితో జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించేలా పనిచేయాలని ఆయన పాత్రికేయులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు

మిగతా 2లో

## ఎరువుల తయారీ పై అవగాహన చేసిన కమిషనర్

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణ మహిళా సమాఖ్య లో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్ల కు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తడి, పొడి చెత్త వేరు చేయు పద్దతి, చెత్తను సెగ్రిగేషన్ చేసి ఎరువు తయారీ చేయు విధానం పై అవగాహన కల్పించారు. కల్వకుర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డును గురువారం సందర్శించారు, బుధవారం మహబుబ్ నగర్ మున్సిపాలిటీలో గల డంపింగ్ యార్డు కు ఆర్పీ లను తీసుకెళ్లి అక్కడ చెత్త సేకరణ, డంపింగ్ చేసే పద్ధతి, సిగ్రిగేషన్ చేసి చెత్త ద్వారా ఎరువుల తయారీ పై కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అవగాహన కల్పించారు, ఈఈ సాయి, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
22 డిసెంబరు 2023

## చెక్కుల పంపిణీకి సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 23న ఈఆర్వోలు ఏఈఆర్ఓలకు ఎన్నికలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున తప్పనిసరిగా అందరూ శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. ఇంకా ఈ సమావేశంలో రెవెన్యూ కు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,రెవెన్యూ అదనపుకలెక్టర్ ఎస్. మోహన్ రావు , హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ. డి. కిషన్ రావ్,సెక్షన్ల సూపరింటిండెంట్లు, తదితరులు హాజరయ్యారు

## పార్లమెంట్ ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌ను ఆయన గురువారం సందర్శించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజ కవర్గపరిధిలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అలంపూర్, నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఇంచార్జ్ ఆర్డీఓ రాంరెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి పత్య నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్, సివిల్ సప్లై డిఎం బాలరాజ్, మార్కెటింగ్ అధికారిని బాలమణి, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ, డిటి రఘు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. వారి వ్యవహారాన్ని చూస్తుంటే పార్లమెంటులో అఘాయిత్యాన్ని పాల్పడిన వ్యక్తులకు కాంగ్రెస్ పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు హనుమాన్లు వ్యక్తం అవుతున్నాయి. కాబట్టి ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, వారి వెనకాల ఎంత మంది పెద్దలు ఉన్న వదిలిపెట్టేది లేదని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది .గౌరవప్రదమైన సభా మర్యాదను ఉల్లంఘించి సభాపతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వారించేది పోయి వారికి వత్తాసు పలుకుతూ వీడియోలు చిత్రీకరించిన రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్ రెడ్డి. జిల్లా కోశాధ్య అధ్యక్షులు ఎస్ .పాండురంగారెడ్డి. అసెంబ్లీ కన్వీనర్ అచ్చు గట్ల అంజయ్య .పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్ .మండల అధ్యక్షులు రాజు గౌడ్. జిల్లా కార్యాలయ ప్రముఖ సుబ్రహ్మణ్యం. శ్రీశైలం యాదవ్. భూషణ్ యాదవ్. యాదయ్య .రాజేష్ కమలేకర్ పాల్గొన్నారు.

## పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)



కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఏపీఆర్ఓ తిరుపతయ్య, ఎలక్షన్ సెక్షన్ సూపర్డెంట్ జాకీర్ అలీ, డిటి బాలరాజ్, రఘు, కలెక్టర్ పిఏస్ ఖాజా మైనుద్దీన్, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ జిల్లా స్థాయి పాత్రికేయులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థిని ఎంపిక



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని విస్డమ్ స్కూల్ కు చెందిన విద్యార్థిని అక్షర శ్రీ ఫుట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయి కి ఎంపికైంది. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 17 బాలికల విభాగంలో 67వ నేషనల్ స్కూల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. బీహార్‌లో జరుగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడలో అక్షరశ్రీ పాల్గొనడం జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థిని అక్షర శ్రీ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

# 2023 అసెంబ్లీ ఎన్నికలులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 105 మంది పోలీస్ సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాధ్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో జిల్లా ఎస్పీ ఆఫీస్ నందు ఎలక్షన్ సెల్ లో బాధ్యతాయుతంగా డ్యూటీ చేసినందుకు మరియు జిల్లా మొత్తంలో ఉత్తమ డ్యూటీ చేసినందుకు గాను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో 105 మంది పోలీస్ సిబ్బందికి రివార్డ్, ప్రశంసా పత్రాలు ఇచ్చి ప్రశంసించిన జిల్లా ఎస్పీ గైక్వర్డ్ వైభవ్ రఘునాథ్ %శ్రూూ%, ఇక ముందు రాబోయే ఎంపీ ఎలక్షన్ మరియు పంచాయతీ ఎలక్షన్‌లో కూడా మంచిగా విధులు నిర్వహించి ఇంకా ఎన్నో రివార్డ్‌లు, ప్రశంసా పత్రాలు అందుకోవాలని సూచించారు.

# హైదరాబాద్ ఉన్న అధికారులను కలిసిన ఐజ మున్సిపల్ అధికారులు





**ఐజ మేజర్ న్యూస్ :** హైద్రాబాద్‌లో కమీషనర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ (సిడిఎంఏ)హరిచందనకి పూలబొకే ఇస్తూ మర్యాద పూర్వకంగా కలిసిన జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ రెవెన్యూ అధికారి మేనేజర్ టీ. రాజేష్ కుమార్,,, అనంతరం టీఎన్జీవో / తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్నా ఆధ్వర్యంలో టీఎన్జీవో కేంద్రం సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీష్ సన్మానిస్తూ ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఉద్యోగులు పెండింగ్ న్యాయమైన సమస్యల పరిష్కార దిశగా భేటీ అయి అనంతరం నాంపల్లి లో తెలంగాణ ఉద్యోగ భవన్లో మున్సిపల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను జగదీష్ కి వివరించగా ఆయా సమస్యలను ఓపిక వింటూ ఆ సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు,, ఇట్టి కార్యక్రమంలో కార్యవర్గ రాష్ట్ర కన్వీనర్ జీ ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు పి వెంకటు గోపాల్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి వెంకట్రావు ,శ్రీనివాసులు, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు,

# ఎమ్మెల్యేను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవనం వద్ద నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ను గురువారం పద్మశాలి సంఘం అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా పద్మశాలీలను గుర్తించి సంక్షేమానికి పెద్దపీట వేయాలని వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే ను కోరారు, ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, శ్రీకాంత్, సంతు యాదవ్, మ్యకల రాజేందర్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలి



**లింగాల, మేజర్ న్యూస్:** రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగ పరుచుకొని లాభాలు గడించాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి రైతులకు సూచించారు. గురువారం అంబటిపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో లింగాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులు, దళారులకు సంప్రదించవద్దని ఎవరైనా ప్రలోభాలకు గురి చేసిన అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తేమశాతం 17% లోపు ఉండాలని కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 2203 పొందాలన్నారు.రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రమాణాలకు అనుగుణంగా తప్పక శుభ్రపరిచి, ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులు తమ ధాన్యం సుమారు ఒక కిలో నమూనా ను ధాన్యం కొనుగోలు కేంద్రంలో చూపి, టోకెన్ పొంది టోకెన్లో చూపిన తేదీన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తీసుకొని రావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కల్లం నుండి నేరుగా ధాన్యాన్ని మిల్లుకు తరలించరాదు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికే తీసుకురావాలన్నారు. తేమ శాతం ఖచ్చితంగా 17% లోపు ఉండేటట్లుగా చేసి మీ టోకెన్ ప్రకారం కేటాయించిన రోజు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి. టోకెన్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రాకూడదన్నారు. ధాన్యం తూకం వేసిన తరువాత రైతులు విధిగా కొనుగోలు రశీదు పొందాలన్నారు.రైతులు తమ ధాన్యం అమ్ముకోవడంలో ఏదైనా సమస్యలు ఎదురైనట్లైతే తమకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేంద్ర రెడ్డి పిఏసిఎస్ సిఈఓ పాండు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు దుస్తువుల పంపిణీ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని మానస గార్డెన్లో గురువారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం అందిస్తున్న దుస్తువులను, మాజీ ఎంపీ మంద జగన్నాథం, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, పండగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ యేసు చూపిన మార్గంలో నడవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీను నాయక్, తాసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్, కౌన్సిలర్లు గోరటి శ్రీను, ఎజాస్, హుమ్లి హనుమ నాయక్, నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, వెంకటయ్య గౌడ్, సంతు యాదవ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# చలో బీమా కోరేగావ్ శౌర్య దివాస్ కరపత్రాల ఆవిష్కరణ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** జనవరి 1న చేపట్టిన చలో బీమా కోరేగావ్ శౌర్య దివాస్ కరపత్రాలను గురువారం పట్టణంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబళ్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నరసింహయ్య హాజరై మాల మహానాడు కార్యకర్తలతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహయ్య మాట్లాడుతూ 28 వేల ఫిశ్వా బ్రాహ్మణులపై అయిదు వందల మంది మహార్ సైనికులు పోరాటం చేసి విజయం సాధించిన రోజుని ప్రతి సంవత్సరం మహారాష్ట్ర ,పూణే సమీపంలోని బీమా కోరేగావ్ లోని మహార్ అమరవీరుల స్తూపం వద్ద శౌర్య దివాస్ ను జరుపుకుంటారని తెలిపారు. 1818 జనవరి 1న రెండు వందల కిలోమీటర్ల కాలినడకన నడిచి, వారం రోజులు పస్తులుండి వెళ్లిన మహార్ లు 20 వేల పతాతిదళం, 8 వేల అశ్విక దళంతో కూడిన ఫిశ్వా సైన్యంతో పోరాటం చేసి గెలిచారని చెప్పారు. వేల సంవత్సరాల బానిస సంఖ్యలకు వ్యతిరేకంగా, వారి ఆత్మగౌరపోరాటానికి ప్రతిక ఈ విజయమని నరసింహయ్య అన్నారు. నాటి యుద్ధంలో 12 మంది మహర్లు అమరులయ్యారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టి ఎం ఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంత్రి చెన్నకేశవులు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, తాలూకా అధ్యక్షులు సల్వాది అంతయ్య, ఎంపీటీసీ రఘునాథ్, మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యామ్ సుందర్, బీస బాలరాజు, ఏనుగొండ నరేందర్, సామ శేఖర్, కమటం విజయ్, అభి, ప్రభుతేజ తదితరులు ఉన్నారు.

# బడిలో, బడి బయట దివ్యాంగులను గుర్తించుట : ఐఈఆర్‌పీ హరిప్రసాద్





**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందని ఐఈఆర్పీ హరి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆదేశానుసారంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి సరియైన విద్యను, క్రమశిక్షణను నేర్పడం జరుగుతుందని తెలిపారు. మరికల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రత్యేక అవసరాలు( దివ్యాంగులు ) కలిగిన విద్యార్థులను గుర్తించుట కోసం బడిలో, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడానికి19-12- 2023 నుండి 10-01-2024 వరకు సర్వే నిర్వహించుట జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోరింట్ల వెంకటేశ్వర్లు, కవితా రెడ్డి, వసంత్ కుమార్, వి.నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన భారత్ వికసత్ యాత్ర



**లింగాల, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన అవసరమని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. గురువారం మండలపరిధిలోని కోమటికుంట, అవుసలికుంట గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ వికసిత సంకల్ప యాత్రలో భాగంగా అవగాహన కల్పించారు. నిరుపేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలకు సంబంధించిన 50 నిముషాల వీడియోను ప్రదర్శించారు. ఎమ్ఎల్ హెచ్ పి భారతి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని మొదటిస్థానంలో నిలిపి దేశ అభివృద్ధికి పాటుపడుదాని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం లో రాయవరం ఎం ఎల్ హెచ్ పి భారతి, ఏఎన్ఎంలు, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో లక్ష్మణరావు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో నర్సరీని ఎంపీడీవో లక్ష్మణరావు గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీలో పలు విషయాలపై వారు ఆరా తీశారు చెట్టు పెప్పకంపై నర్సరీ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు అదేవిధంగా నిధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో వారితోపాటు పంచాయతీ సెక్రెటరీ నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థిని ఎంపిక



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని విస్డమ్ స్కూల్ కు చెందిన విద్యార్థిని అక్షర శ్రీ ఫుట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయి కి ఎంపికైంది. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 17 బాలికల విభాగంలో 67వ నేషనల్ స్కూల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. బీహార్‌లో జరుగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడలో అక్షరశ్రీ పాల్గొనడం జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థిని అక్షర శ్రీ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

## చొప్ప కత్తిరించు యంత్రములకు సబ్సిడీ ఉంది

### - ఎస్సీ, ఎస్టీ రైతులు వినియోగించుకోవాలి

**రేవల్లి మేజర్‌న్యూస్:** చొప్ప కత్తిరించు యంత్రముల కు సబ్సిడీ అందుబాటులో ఉంది అని,వీటికి సంబంధించి కావలసిన రైతులు స్థానిక పశు వైద్యశాల నందు సంప్రదించగలరని ,అవసరాన్ని బట్టి కింది విధంగా సబ్సిడీ ఉన్నదని ,మండల పశు వైద్య అధికారి డా ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.వాటికి సంబంధించి ఈ విధంగా పేర్కొన్నారు. 2ఎచ్ పి 3 కత్తుల మిషన్ కొరకు 39000 రూపాయలకు గను 8000 సబ్సిడీ పోను రైతు వాటా గా 31,000 రూపాయలు, 3 ఎచ్ పి 3కత్తుల సింగిల్ ఫేస్ మోటార్ కొరకు 46500 రూపాయలు ,10000 సబ్సిడీ పోను రైతు వాటా 36,500 రూపాయలు, 3 ఎచ్ పి 3 కత్తుల 3 ఫేస్ మోటార్ కొరకు 48000 రూపాయలు,10000 సబ్సిడీ పోను 38,000 రైతు వాటా గాను కట్టవలసి ఉంటుంది.అవసరం ఉన్న ఎస్సీ , ఎస్టీ రైతు లు సంబంధిత రూపాయలను రైతు వాటాగా డి వి ఏ ఎచ్ ఓ -వనపర్తి పేరు మీద డి డీ తీసి, తీసిన డిడి తో పాటు దరఖాస్తు ఫారం ని స్థానిక పశువైద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## అర్బన్ తాసిల్దారు రాధాకృష్ణను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఏర్పుల నాగరాజు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కురువ నరేష్ యాదవ్ గురువారం మహబూబ్‌నగర్ అర్బన్ తాసిల్దార్ రాధాకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. పట్టణ పరిధిలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో హన్వాడ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాకేష్, జయ కుమార్ వారి వెంటఉన్నారు.

# పాఠశాల విద్యార్థులే పర్యావరణ పరిరక్షకులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థులే పర్యావరణ పరిరక్షకులని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం యంగ్ ఎర్త్ లీడర్ అనే అంశం పైన కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యా యులకు పర్యావరణం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూమి పైన నివసిస్తున్న మనమందరము ప్లాస్టిక్లను నిర్మూలించి భూమి స్వభావాన్ని అర్థం చేసుకొని అక్కడ మొలిచే మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత లోపిస్తే ఎన్నో అనర్థాలకు దారితీస్తుందన్నారు, భూకంపాలు, తుఫాను, అనేక జబ్బులకు గురి కావడం కావచ్చనీ ఇలాంటి అనర్థాలు జరగకుండా ఉండాలంటే పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నారు, మంచి పర్యావరణాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి వెంకటయ్య, కల్వకుర్తి మండల విద్యాధికారి బాసు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు, రవి కిరణ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వైభవంగా ధనుర్మాస పూజలు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రశాస్తి గల శ్రీ కోదండరామచంద్రస్వామి పురాతన దేవాలయంలో ప్రతిరోజు సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు వైభవంగా శాస్త్రక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ధరూరి రామాచార్యులు గురువారం తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు తెల్లవారుజామున వేద మంత్రోచ్ఛనుల మధ్య సుప్రభాత సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటలకు గోదాదేవి అమ్మవారి తిరువారాధన, తిరుప్పావై, పాశురం పఠనం,6:30 నిమిషాలకు భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం, సామూహిక సంకీర్తన, 7 గంటలకు స్వామివార్లకు నివేదించిన ప్రత్యేక ప్రసాదాలు భక్తులకు వితరణ 7:15 నిమిషాలకు ధనుర్మాస పూజలో పాల్గొన్న భక్తుల కుటుంబ సభ్యులతో గోదా సహిత రంగమన్నార్ అష్టోత్తర నామావళితో పుష్పార్చన అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం ఉంటుందని పూజారి దారూరు రామాచార్యులు తెలిపారు. జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజు నిర్వహించానున్నట్లు వెల్లడించారు. ఈనెల 23న వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. గోదాదేవి మాత కృపా కటాక్షాలు పొందుటకు ధనుర్మాస పూజలు భక్తులు పాల్గొనాలని కోరారు.

# పెండింగ్ జీతాలు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికుల వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** నెల తరబడి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌కు వినతిపత్రం ఇచ్చారు. నీకు ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కురుమూర్తి, వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతీ నెల వేతనాలు ఇవ్వాలని, పోస్టల్ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించాలని, మల్టీపర్పస్ వర్కర్ పై వేధింపులు ఆపాలని, బట్టలు, చెప్పులు ,మాస్కులు, బ్లౌజులు బూట్లు పనిముట్లు శానిటైజర్ తదితర సరఫరా చేయాలని కోరారు.

# క్రషర్ మిషన్ ఏర్పాటుకు గ్రామ పంచాయతీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు

## - చౌడూర్ సర్పంచ్ వెంకటేష్



**నవాబ్ పేట మేజర్ న్యూస్:** చౌడూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసే క్రషర్ మిషన్ ఏర్పాటుకు సంబంధించి గ్రామ పంచాయతీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అని సర్పంచ్ వెంకటేష్,ఉప సర్పంచ్ భర్త ఆంజనేయులు తెలిపారు.క్రషర్ ఏర్పాటు చేసే యజమానులతో ఉన్న అనుమతుల పత్రాలను పరిశీలించి గ్రామ పంచాయతీ, గ్రామ పెద్దలు, ప్రజలు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి సరైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.తమకు ఎలాంటి పత్రాలను ఇవ్వడం లేదు అని ఇచ్చిన వెంటనే వాటన్నింటిని పరిశీలిస్తామని చెప్పారు.చుట్టుపక్కల రైతులకు జీవరాశు లకు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవు అని తేలితేనే గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని సర్పంచ్ వెంకటేష్ అన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** సల్కర్ పేట్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల చిన్న చంద్రయ్య బుధవారం రోజు మృతి చెందారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిస్తూ తక్షణ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన సల్కర్ పేట్ గ్రామ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి  ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉషన్న, నర్సింహారెడ్డి, ఆనందం, రామకృష్ణ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భక్తి మల్ల మొగులయ్య, రఘు, చిట్యాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ బృందం



తరగతి గదిలో విద్యార్థుల వర్క్ షీట్లు పరిశీలిస్తున్న బృందం సభ్యులు

**పానగల్ (మేజర్ న్యూస్):** మండలపరిధిలోని బండపల్లి,కేతేపల్లి,తెల్లరాళ్లపల్లి తాండ తో పాటు జమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలను గురువారం మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి మానిటరింగ్ బృందం సభ్యులు సందర్శించారు. మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, మండల నోడల్ అధికారి శ్రీరాములు, కేతపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఆర్పి రామ్ దాస్ లు పాఠశాలలో విద్యార్థులను తరగతుల వారీగా తెలుగు ఇంగ్లీష్ గణితంతో పాటు అన్ని అంశాలపై వర్క్ షీట్లను పరిశీలించారు. చదివించడం రాయించడం ప్రశ్నలు అడగడం లాంటివి చేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డిని సన్మానించిన ప్రముఖ న్యాయవాదులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ సహచరుడు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన న్యాయవాదులు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన జి.మధుసూదన్ రెడ్డిని అభినందించి, సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు మరియు ప్రముఖ న్యాయవాదులు.

# యువకులు కబడ్డీ పోటీలు సద్వినియోగం చేసుకోవాలి

## - విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా మక్తల్ పిఈటిల ఆధ్వర్యంలో ఈ నెల 24 ,25 తేదీలలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ, మాగనూర్, మక్తల్, ఊట్కూర్, నర్వా, అమర్ చింత, ఆత్మకూరు మండలాలలోని గ్రామాల యువకులకు నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు విశ్రాంత పీఈటి బి.గోపాలం గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కబడ్డీ పోటీలను ఈ నెల 24న ఆదివారము ఉదయము 10 గంటలకు స్థానిక గౌరవ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారని బి.గోపాలం తెలిపారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ స్థానం నగదు బహుమతి రూ.15,000 వేలు, ద్వితీయ స్థానం నగదు బహుమతి రూ .10,000 వేలుతో పాటు ట్రోఫీలు అందజేయ బడును అని నియమ నిబంధనలు. తమ గ్రామాల క్రీడాకారులు మాత్రమే తమ జట్టులో ఆడాలి, ఇతర క్రీడాకారులను ఆడించరాదు. తమ ఆధార్ కార్డుతో రావాలి. తమ జట్ల ఎంట్రీలను ఈనెల 23 సాయంకాలం ఐదు గంటల లోపు ఇవ్వాలి. జట్టు ఎంట్రీ ఫీజు రూపాయలు 500 చెల్లించాలి. ప్రతి గ్రామము నుండి ఒక జట్టు మాత్రమే పాల్గొనాలి. తుది తీర్పు అఫీషియల్సిందే ఉంటుంది. పిలిచిన వెంటనే జట్టు కబడ్డీ కోర్టులో రిపోర్టు చేయాలి లేనియెడల జట్టును తొలగించ బడును. కబడ్డీ పోటీలను మ్యాట్ పై  ఆడించడం జరుగుతుందని పిఈటి బి.గోపాలం అన్నారు ఈ సమావేశంలో పీఈటీలు %చీ%. రాఘవేందర్, కె.రాకేష్, భీమ్ రెడ్డి, అబ్రేష్, ఎస్.రమేష్, షాబుద్దీన్ పాల్గొన్నారు. మిగతా వివరాలకు 630 1309561, 9010207894, 9 666 855965. నంబర్లను సంప్రదించగలరు.

# అన్ని సమస్యలు పరిష్కరిస్తాం - మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ




**అలంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అల్లంపూర్ ఎంపీపీ బేగం గోకారి జెడ్పిటిసి శంషాబాద్ ఇస్మాయిల్ అన్నారు. గురువారం రోజు అల్లంపూర్ లోని మహిళా సమాఖ్య భవనంలో ఎంపీపీ శంషాద్ బేగం గోకారి అధ్యక్షతనలో ఏర్పాటుచేసిన మండల సమావేశంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న అనేక సమస్యలను త్వరలోనే శాశ్వతంగా పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీపీ బేగం గోకారి జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని ఎవరు ఆ ధైర్య పడాల్సిన అవసరం లేదని సర్పంచులకు ఎంపిటిసి లకు వారు సూచించారు. గత కొన్ని రోజులుగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను గ్రామ సర్పంచులు వారి వారి గ్రామాలలో ఏదేచ్ఛగా గ్రామసభలు నిర్వహించుకోవలసి ఉన్నదని ఆ గ్రామ సభలకు అధికారులు పాల్గొంటారని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎంపీపీ జడ్పిటిసి వారికి తెలిపారు. గ్రామాలలో నెలకొన్న పారిశుద్ధ్య పనులకు నిధులను వారి వారి గ్రామాలలో సర్పంచులు ప్రత్యేక బడ్జెట్ తో పరిష్కరించుకోవలసి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్, అంబేద్కర్ విగ్రహానికి ఆటంకం కాకుండా అయిజ పెద్ద వాగు బ్రిడ్జి నీ పూర్తి చేయండి





**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని పెద్ద వాగుపై ఉన్న సోమనాద్రి కాలం నాటి బ్రిడ్జి పూర్తిగా డామేజ్ కావడంతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం చివరి దశకు చేరుకున్నదని, ప్రజల సౌకర్యార్థం అనుకున్న సమయంలోపే నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నందుకుగాను ఐజ అఖిలపక్షం తరఫున మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న మరియు మున్సిపల్ కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేస్తూ మున్సిపల్ ఏ ఈ గోపాల్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మున్సిపల్ చైర్మన్ ను పెద్ద వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం చివరి దశలో ఉన్నందున బ్రిడ్జి పై నుండి వెళ్లే రహదారికి ఒక వైపు కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డ్ మరోవైపు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఉన్నదని ఈ సర్కిల్ నాలుగు రోడ్ల సర్కిల్ గా ఉన్నదని బ్రిడ్జి పై నుండి వచ్చే రహదారి వలన కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డు కు వెళ్ళడానికి ప్రజలకు అసౌకర్యంగా మారే ప్రమాదం ఉంది. అంబేద్కర్ విగ్రహం మరియు మార్కెట్ యార్డులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా బ్రిడ్జిపై నుండి వెళ్లే రహదారిని పూర్తిచేయాలని అఖిలపక్షం తరఫున మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న ఆధ్వర్యంలో విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు  అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే కసిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## - యువ నాయకుడు పడకంటి వెంకటేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ యువ నాయకుడు పడకంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పరంగా ఎంతో వెనుకబడిన కల్వకుర్తి ప్రాంతాన్ని నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా రెండు పర్యాయాలు సంక్షేమ పనులకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు, కల్వకుర్తి ప్రాంతానికి సాగునీరు అందించేందుకు కీలక భూమిక పోషించిన విద్యావేత్తకు మంత్రి పదవి అవకాశం కల్పించాలన్నారు, కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి ఎమ్మెల్యే కసిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వెంకటేష్ అభిప్రాయపడ్డారు.

# ఉపరాష్ట్రపతిని కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గు చేటు...

**రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్కర్‌కి బేషరతుగా రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి..మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి**





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 21):టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ,రాజ్యసభ సభ్యులు ఉప రాష్ట్రపతి జగదీప్ దంతర్ ని కించపరుస్తూ ఇండియా కూటమి, కాంగ్రెస్ సంబంధించిన అధ్యక్షులు రాహుల్ గాంధీ వీడియో తీసి కించ పరచడం సిగ్గు చేటని చేవెళ్ల పార్లమెంట్ మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.ఈ మేరకు గురువారం రాహుల్ గాంధీ చర్యలను ఖండిస్తూ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో డైరీ ఫార్మ్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డిలు మాట్లాడుతూ... ఉపరాష్ట్రపతిని ఈ విధంగా వీడియోలు తీయడం అనేది యావత్ భారతదేశాన్ని కించపరిచే విధంగా ఇండియా కూటమి సభ్యులు వ్యవహరించడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండించారు.రాహుల్ గాంధీ భారత దేశ గౌరవాన్ని దిగజార్చారని, విదేశాల్లో ఉండి చదువుకున్నటువంటి రాహుల్ గాంధీకి భారత దేశ చరిత్ర తెలియదని వారు మండిపడ్డారు.ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్కర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పి తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.భారతదేశ చరిత్రలో ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా గౌరవ స్థానంలో ఉన్న ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ ను అగౌరపరిచిన దాఖలాలు లేవని, జాతీయ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడిలాగా వీడియో తీసి పెట్టడం సిగ్గుచేటు అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగినట్లయితే భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ , మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వై . శ్రీధర్ , పార్లమెంట్ కన్వీనర్ నారాగుడెం మల్లారెడ్డి , కోకనూర్ మహాలింగంగౌడ్ , బొక్క బాల్ రెడ్డి , కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ , కాడెం సుధాకర్‌డి.లక్ష్మీనారాయణ ,ఆర్.రాజశేఖర్,ఎన్. జగన్‌జోగి వెంది , నాగేష్ యాదవ్ , రవి , శ్రీనివాస్ గౌడ్, అడికే జనార్ధన్ , నిఖిల్, బాబురావు యాదవ్ , బీరప్ప , బిక్షపతి యాదవ్ , రావుల జగన్ , భాస్కర్ రెడ్డి, ఈ.వేణుగోపాల్ , రాఘవరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## తాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



**బోళ్ల యాదగిరి ముదిరాజ్**

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కల్వకుర్తి, అచ్చంపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌కి ఎమ్మెల్సీ ఇవ్వాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యాక్షులు బోళ్ళ యాదగిరి ముదిరాజ్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ గత అసెంబ్లి ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఉద్యమకారులను ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ని అదికారంలోకి తీసుకవచ్చేందుకు ఎంతగానో కృషి చేశారని యాదగిరి ముదిరాజ్ అన్నారు. అధికార పార్టీ బిఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీ గెలిపే ముఖ్యంగా పనిచేసిన వారికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు గెలుపే ధ్యేయంగా బాలాజీ సింగ్ ప్రతి గ్రామంలో పర్యటిస్తూ గత ప్రభుత్వం పై పోరాటం చేశారని యాదగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి రూ. 100501ల విరాళం అందజేత

★విరాళదాత మూడావత్ గబ్రునాయక్ ను సత్కరించిన అయ్యప్ప మాలధారణ భక్తులు



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో చేపట్టిన అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి మండల పరిధిలోని చాకలిదానిగుట్టతాండకు చెందిన యువనాయకులు మూడావత్ గబ్రు నాయక్ 100501 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం హనుమాన్ ఆలయంలో మాలధారణ చేపట్టిన భక్తులతో కలిసి గబ్రునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సన్నిదాన నిర్మాణానికి తనవంతు తోడ్పాటుగా లక్షా 501 రూపాయల విరాళం చెక్కును మాలధారణ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మాలధారణ భక్తులు విరాళదాతను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా చాకలిదానిగుట్టతాండ సర్పంచ్ రాజునాయక్ అయ్యప్ప స్వాముల సన్నిదాన నిర్మాణానికి 51వేల రూపాయల విరాళం అందజేశారు. మాలధారణ భక్తులు సర్పంచ్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు రాజశేఖర్, సాంబయ్య, అంజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 19 : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృాఎద్ధికి కృాఎషి చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని.. అలాగే నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పోలేపల్లి, సింగంపల్లి, శెట్టిపల్లి, మాలెపల్లి సర్పంచ్ లు గోదాదేవి సత్యం, బలరాం, ప్రేమలత నరసింహ కోరారు. గురువారం వారు ఆమనగల్లులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతగా ఎదిగిన కసిరెడ్డి నారాయణరెడ్డి నిస్వార్థంగా ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చి మచ్చలేని నేతగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృాఎద్ధి చెందుతుందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇస్తే కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వీరు ఎంతో అభివృాఎద్ధి చేస్తారని వారన్నారు. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో నారాయణరెడ్డి కి రేవంత్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని వారు తెలిపారు.

## కొత్త రేషన్‌కార్డుల ప్రకటన హర్షణీయం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయనున్నట్లు ప్రకటించడం హర్షణీయమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్‌కుమార్ అన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రేషన్ బియ్యం రాక తిండిలేక ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారని, కూతురు వివాహం చేస్తే ఆమె వివరాలను రేషన్‌కార్డుల నుంచి తొలగించిన అధికారులు అత్తగారిం ఇంట్లోగల రేషన్‌కార్డులో నమోదు చేయలేకపోయారని తద్వారా ఎంతో మంది లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం మారడంతో రేషన్‌కార్డుల మంజూరుపట్ల కదలిక వచ్చిందని, ఇప్పటికైనా నిరుపేదలు రేషన్‌కార్డులు రావడం హర్షణీయమన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి డోకూరి సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మండల పరిదిలోని మాధాయిపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గుళ్ళ మణెమ్మ యాదయ్య దంపతుల కుమార్తె రజిత వివాహం నిశ్చయం కాగా మణెమ్మ యాదయ్యల ఆర్థిక పరిస్థితి స్థానిక నాయకులు బయ్య రవికుమార్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రజిత వివాహానికి తన వంతు సహకారంగా స్థానిక నాయకుల ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సాహాయం అందజేశారు. అదేవిధంగా గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆయిల్ రాఘవేందర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలు ఆర్థిక సాహాయం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ గ్రామ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, స్థానిక నాయకులు భయ్యా రవికుమార్, చిలకం ఆంజనేయులు, టి భాస్కర్, వార్డు సభ్యులు ఎం. ఎల్లయ్య, నాయకులు చిలకం రామస్వామి, ఎం.అశోక్, సి రవి, బి అంజయ్య, సి రవి, కోనేటి దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 ఆమనగల్లు పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం గ్రీన్ మేకర్ అసోసియేషన్ సభ్యులు చారిజబుల్ మైక్ సెట్ ను బహూకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో స్థిరపడి పేద విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ సంస్థ సేవలు అందిస్తుందని,తమ సేవా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటయ్య అసోసియేషన్ సభ్యులు సురేష్ కుమార్ రవి కిరణ్ మల్లేష్ లక్ష్మణ్ నరసింహ రంగారావు దినేష్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఉదయ నగర్ కాలనీ చెందిన మారోజు గోదవరమ్మ మృాఎతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృాఎతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుడు నాగిళ్ళజగన్ చేతుల మీదుగా మృాఎతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, దార్ల వినోద్, వనం శేఖర్, గుజ్జరి శ్రీను, తదితరులుపాల్గొన్నారు.

## కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తుకు ఆహ్వానం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) ః చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి గురువారం ఓ ప్రకనటలో తెలిపారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో పనిచేసేందుకు ఒక అటెండర్, ఒక వాచ్‌మెన్ ఉద్యోగాల కోసం దరఖాస్తు కోరడం జరిగిందన్నారు. ఈ పోస్టుల దరఖాస్తుకు 10వ తరగతి పూర్తి చేసిన వారు అర్హులని, ఉద్యోగంలో చేరిన వారికి ప్రతి నెల వేతనం రూ.9750 ఇవ్వడం జరుగుతుందన్నారు. చేవెళ్ల మండలంకు చెందిన వారై ఉండాలని, అసక్తి ఉన్నవారు ఈనెల 26వ తేది వరకు చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9100439368లకు సంప్రదించాలన్నారు.

# జార్ఖండ్ వలస కార్మికుడికి విముక్తి కల్పించిన జన్ సాహస్, అంకిత సంస్థ



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన చింటు కుమార్ అనే వలస కార్మికుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ కాళహస్తి ప్రాంతంలో నిర్మాణ సంస్థ లో పనినిమిత్తం వలస వెళ్లిన కార్మికుడిని నిర్బంధించి పని చేయించుకుంటున్నారని కార్మికుడి తండ్రి జన్ సాహస్, అంకిత సంస్థ టోల్ ఫ్రీ 180012011211 నెంబర్ ద్వారా సమాచారం అందించారు. దీంతో సంస్థ వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, జార్ఖాండ్ నుండి లీగల్ అడ్వకేట్ సందీప్ కుమార్ కలిసి శ్రీ కాళహస్తి లో కార్మికుడి కోసం రెస్క్యూ నిర్వహించారు. కార్మికుడు పని చేసే స్థలాన్ని గుర్తించి కార్మికుడి వివరాలను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట్ రాం రెడ్డి దృష్టికి తీసుకెల్లారు .వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా కార్మిక శాఖా కమిషనర్ కు విచారణకు ఆదేశించారు. కార్మిక శాఖా కమిషనర్ బాలు నాయక్ నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్, రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో విచారణ చేపట్టారు. కార్మికుడికి విముక్తి కల్పించడమే కాకుండా కార్మికుడు పని చేసి పెండింగ్ లో ఉన్న 3 నెలల వేతనాలను ఇప్పించడం జరిగింది. అనంతరం కార్మికుడిని, కుటుంబ సభ్యులను రైల్ మార్గం ద్వారా





స్వగ్రామాని (జార్ఖండ్ ) కి పంపించడం జరిగింది. దీంతో జన్ సాహస్ మరియు అంకిత సంస్థ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ మాటా ్లడుతూ..... వలస కూలీల కోసం సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ కుమార్, జార్ఖండ్ ఫీల్డ్ ఆఫీసర్ విశ్వకర్మ అనిల్ కుమార్ రెస్క్యూలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్



చౌడపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుడుగా, డాక్టరేట్ గా, విద్యాసంస్థల చైర్మన్, వైద్యుడుగా పేరున్న పరిగి నియోజకవర్గం శాసనసభ సభ్యుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి, పరిగి నియోజకవర్గం ప్రజలకు సేవచేస్తూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల్ జోన్ నుంచి చార్మినార్ జోన్ లో విలీనం చేయుటకు పట్టువదలని విక్రమార్కుడిగా పోరాటం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి కచ్చితంగా రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడుగా జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు విజయం సాధించడంలో కృషి చేశారని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపరాష్ట్రపతిపై రాహుల్ గాంధీ అనుచిత ప్రవర్తనకు నిరసనగా బిజెపి నాయకుల నల్ల బ్యాడ్జీలతో నిరసన

## బిజెపి మండల అధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్

కుల్కచర్ల మేజర్ న్యూస్(డిసెంబర్21): కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపరాష్ట్రపతి పై రాహుల్ గాంధీ అనుచిత ప్రవర్తనకు నిరసనగా బిజెపి నాయకుల నల్ల బ్యాడ్జీలతో నిరసన చేశారు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ నిండు పార్లమెంటులో దౌర్జన్యంగా వ్యక్తులు దూసుకొచ్చి బాష్ప వాయువు ప్రయోగించి అందరినీ గందరగోళానికి సృష్టించడానికి కారణమైనారు ముఖ్యంగా దీని వెనక ఇండియా కూటమి మరియు రాహుల్ గాంధీ ప్రమేయంఉందని తెలిసింది 2024 జరిగే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోవసారి భారీ మెజార్టీతో అధికారం చేజిక్కుకుంటుందని జీర్ణించుకోలేక బిజెపి పార్టీని అ ప్రతిష్ట పాలు చేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ కుట్ర పని ఇలాంటి గోరాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా ఉపరాష్ట్రపతినికూడా అగౌరపరిచారని వెంటనే ఇండియా కూటమి సభ్యులు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దేశ ప్రజల ఆగ్రహానికి గురి అవుతారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోసారి గెలుపు తథ్యమని అన్నారు.యావత్ దేశ ప్రజలు



నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు ఒకవైపు ఇంకోవైపు ఈ దేశ చరిత్రలో అయోధ్య రామ మందిరాన్ని పునర్ ప్రతిష్టించుతున్న సందర్భంలో బిజెపికి ఏక్కడ ఖ్యాతి చెందుతుందోనని తీర్మించుకోలేక ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ గౌడ్, సురేష్, రామకృష్ణ, కర్ణయ్య, భీమయ్య, ఆంజనేయులు, గోపాల్,వార్డు సభ్యులు మహిపాల్, యాదయ్య,గోపాల్, సిద్దయ్య, హనుమంతు, వెంకటేష్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆధ్యాత్మికవేత రుద్ర గురూజీ



కుల్కచర్ల, రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): కుల్కచర్ల మండలానికి చెందిన ఆధ్యాత్మిక వేత గురువు రుద్ర గురూజీ గురువారం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నగరంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు మాట్లాడుతూ.. గురువులకే గురువైన ఆధ్యాత్మికవేత్త రుద్ర గురూజీ మా వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం రుద్ర గురూజీ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. తనని నమ్ముకున్న వారి కోసం శివుడి ఆజ్ఞతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# ప్రతి విద్యార్థి పట్టుదలతో ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలి

## – పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) : ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నెజిగూడ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు ఘట్‌కేసర్ సిఐ మహేందర్ రెడ్డి సహాకారంతో అందించిన క్రీడా దుస్తువులను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉన్నత స్థానాలలో రాణించడానికి దాతలు చేయుతను అందించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడా విద్యార్థులకు సిఐ మహేందర్ రెడ్డి క్రీడా దుస్తువులు అందించడం హర్షనీయమని, ఇదే స్ఫూర్తితో మరింత మంది దాతలు చేయుతను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరి శంకర్, నాయకులు గోపాల్ నాయక్, రాజా నాయక్, విక్రమ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యంనంపేట్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లోని శ్రీ బునీల సమేత రంగనాయక స్వామి వెంటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఏర్పాట్లను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి గురువారం పరిశీలించారు. వైకుంఠ ఏకాదశి పండగ నాడు స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తాగునీరు, బయో టాయిలేట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రి కాశయ్య, పోలగోని రాజేష్ గౌడ్, బొక్క బుచ్చి రెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## పరిగి ఎస్ఐ సత్యనారాయణ



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పరిగి ఎస్సై సత్యనారాయణ అన్నారు. గురువారం పరిగి పట్టణంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వాహనదారులు మద్యం తాగి వాహనాలు డ్రైవ్ చేయవద్దని సూచించారు. మధ్యం తాగి వాహనాలు నడిపితే కేసు నమోదుచేసి కోర్టుకు పంపుతామని హెచ్చరించారు. రాబోయే నూతన సంవత్సరం దృష్టిలో ఉంచుకుని ముందుగానే డ్రింక్ అండ్ డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు.

# నేడు గిరిగెట్‌పల్లి,అనంతగిరిపల్లి ఎజిఎల్‌కు విద్యుత్ అంతరాయం

## వికారాబాద్ డీఈ సంజీవ్,ఎడి సత్యనారాయణ రెడ్డి,ఏఈ పూమచందర్ రావు

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(డిసెంబర్21):33/11 కెవి గిరిగెట్‌పల్లి విద్యుత్ ఉపకేంద్రంలో అత్యవసర మరమ్మత్తుల కారణంగా గిరిగెట్‌పల్లి గ్రామం,అనంతగిరిపల్లి ఎజిఎల్‌కు విద్యుత్ అంతరాయం ఉంటుందని వికారాబాద్ డీఈ సంజీవ్,ఎడి సత్యనారాయణ రెడ్డి,ఏఈ పూమచందర్ రావులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 04.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.కావున విద్యుత్ వినియోగ దారులు అందరూ సహకరించలని వారు కోరారు.

## సర్పంచి పద్మపై సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆర్డిఓకు వినతి




**కల్వకుర్తి మేజర్ న్యూస్:** సర్పంచి పద్మపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలని కోరుతూ గురువారం బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ శ్రీను నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిసి సర్పంచ్ లపై కావాలని కక్ష పూరితంగా సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు, గత ప్రభుత్వ హయాంలో కూడా బీసీ సర్పంచులను అనుగదొక్కెందుకే సస్పెండ్ చేశారని గుర్తు చేశారు, అదే దారిలోనే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ సర్పంచును రాజకీయంగా ఎదగకుండా సస్పెండ్ చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు, అవినీతి ఆరోపణలతో పద్మ అంజి యాదవ్ పై వేటువేయడం, అదే చెక్ పవర్ ఉండి చెక్ లాపై సంతకం చేసిన ఉప సర్పంచ్, సెక్రెటరీ లు బాధ్యులు కాదా అని వారు ప్రశ్నించారు, బీసీ సామాజిక వర్గానికి చెందిన సర్పంచిని సస్పెండ్ చేసి, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉప సర్పంచ్ కు పవర్ ఇస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు ఇవ్వడం సరైంది కాదన్నారు, వెంటనే అధికారులు సస్పెండ్ వేటు ఎత్తివేసి స్పెషల్ ఆఫీసర్ తో విచారణ జరపాలని, లేని పక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. వినతి ఇచ్చిన వారిలో జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దయ్య యాదవ్, మ్యాకల రాజేందర్, లక్ష్మయ్య గౌడ్, రుక్కయ్య యాదవ్, నక్క ప్రదీప్, సోమాజి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**అయిజ మేజర్ న్యూస్ :** వైద్య వృత్తి అనేది సమాజంలో ఎంత ప్రామాణికమైనదో మనందరికీ తెలిసిన విషయమే ఒక్క నిమిషం వైద్య వృత్తి ఆపితే ప్రపంచమే మూగబోతుంది, అంతటి ప్రాముఖ్యత కలిగిన వృత్తి ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయంగా ముందుకు వెళుతుంది అంటే దానికి కారణం వైద్య వృత్తిలో ఉన్న సిబ్బంది రేయింబవళ్లు 24 గంటలు వైద్య సేవలో నిమగ్నమై ప్రజాసేవలో ఉంటున్నారు. అంతటి శ్రమను గుర్తించారు కాబట్టి మన అందరి విశ్రాంతి కొరకు ఆటవిడుపు కార్యక్రమాలను పలు సందర్భాలలో నిర్వహించుకోవడం జరుగుతూ వస్తున్నది. కాబట్టి రాబోవు 25న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకునే పండగగా పేరొందిన క్రిస్మస్ పండుగ సందర్భంగా అయిజ పట్టణంలోని సంత బజారులో ఉన్న బస్తి దవాఖానాలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయిజ లోని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు మధుబాబు, విష్ణు, హేమమానస, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణ భూసేకరణ పనులు చేపట్టాలి

**లింగాల, మేజర్ న్యూస్:** ఆదిమ జాతి చెంచు గిరిజనులు అధికంగా నివసించే శ్రీరంగాపురం గ్రామ శివారులో ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి టవర్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన సంబంధిత రెవెన్యూ అధికారులు భూసేకరణ పనులు చేపట్టడంలో కాలయాపన చేస్తుండడంతో టవర్ నిర్మాణం కాకపోవడంతో ఫోన్ సౌకర్యం లేక చెంచు గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సర్పంచ్ అక్కమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 360 లో రెండు గుంటల భూమి ఇవ్వమని 19 డిసెంబర్ 2022 నాడు గ్రామపంచాయతీ నుండి తీర్మానం చేసి పంపగా అట్టి భూమిపై ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం తెలిపిన రెవెన్యూ అధికారులు స్పందించలేదని తెలిపారు. రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల మధ్య ఈ భూవివాదము జరుగుతుండడంతో గత్యంతరం లేక మరో ప్రభుత్వ భూమిని 11 ఆగస్టు 2003న గ్రామపంచాయతీ తీర్మానం చేసి పంపగా గిర్దవారు సర్వేయర్ మోఖపై వచ్చి పరిశీలించి రిపోర్ట్ ఇచ్చినప్పటికీ భూ నిర్ధారణలో తాసిల్దార్ కాలయాపన చేస్తుండడంతో టవర్ పనులు నిలిచిపోయాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజనుల ఇబ్బందులు తొలగిస్తూ టవర్ నిర్మాణ పనులు చేపట్టి తగు న్యాయం చేయాలని కోరారు.

# బేటి బచావో బేటి పడావోపై అవగాహన






**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లి మండలంలోని కొండేరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో, కొండేరు గ్రామంలో అగన్‌వాడీ సెంటర్‌లో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రములో భాగముగా జిల్లా మహిళ సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ జ్యోత్న మాట్లాడుతూ ఆహారం పోషకాహారం, న్యూట్రిషన్, రక్తహీనత ,వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ పరిశుభ్రత, సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ విద్యార్థినిలకు తెలియజేసారు. జెండర్ స్పెషలిస్ట్ సరోజ మాట్లాడుతూ హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 14567, 100. బాల్య వివాహాల నిర్మూలన. బాలల లై%శీ%గిక వేదింపుల చట్టం. లింగ సమానత్వం, లింగ వివక్ష గురించి తెలియజేశారు. మహిళాలు అన్ని రంగాల్లో ముందు ఉంటూ హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. జెండర్ స్పెషలిస్ట్ చిట్టెమ్మ మాట్లాడుతూ అదే విధంగా బేటి బచావో బేటీ పడావో భాగంగా ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం. %ూజాజూూ ఖివీ% -2012, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని తెలియజేస్తూ అదేవిధంగా బాలికలు ఉన్నత చదువులు చదవాలని తద్వార ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నేటి బాలలే రేపటి బావి భారత పౌరులుగా ఉండాలిని, లైంగిక వేధింపులు, అదేవిధంగా బాలల హక్కులకు ఆటంకం వాటిల్లతే చైల్డ్ హెల్ప్ లైన్-1098 నంబరుకు కాల్ చేయాలని తెలియజేశారు మహిళాలు వారి కోసం తయారు చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత. ఆర్థిక అక్షరాస్యత నాగరాజు సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, హ్యాకింగ్, సైబర్ నేరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నల్లారెడ్డి ఇంఛార్జి హెచ్‌ఎం.సమత, శుభ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ పట్టణంలోని బిలీవర్స్ చర్చిలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్సన్, రాజు... ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... జీసస్ బోధనలు అని అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో నేతలు ఎ.రవి కుమార్, ఆడెం శ్రీనివాస్, అడ్వకేట్ దత్తాత్రేయ, వాకిటి హనుమంతు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బోధన సమయంలో తప్పకుండా బోధన నియమాలు అనుసరించాలి





**అయిజ రూరల్ న్యూస్ :** మేడికొండ ఉన్నత పాఠశాల సముదాయ సమావేశంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విజయవంతంగా ఎఫ్.ఎల్.యన్ విజయవంతం చేయాలని ఎంఇఓ నర్సింహా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కర్రెప్ప కోరడమైనది. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠం చెప్పేటప్పుడు టీచర్ మాడ్యూల్, పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్‌లకు అలైన్‌మెంట్ చేయాలని కోరడమైనది. అలాగే ప్రతి 5 రోజుల తర్వాత 6 వరోజు మదింపు ఖచ్చితంగా చేయాలని కోరడం జరిగింది. అనంతరం పాఠశాలకు సంబంధించిన మన ఊరు మన బడి పురోగతిని పరిశీలించడం జరిగింది. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఎంఈఓ నరసింహ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రెప్ప, ఉపాధ్యాయులు కాంట్రాక్టర్‌ను కోరడమైనది.

## యాసంగి పంటలను సాగు చేయవద్దు - ఏఓ దకేశ్వర్ గౌడ్





**చిన్నంబావి మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు జూరాల కాలువల కింద యాసంగిలో పంటలను సాగు చేయవద్దని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. జూరాల డీఈ భాస్కర్ జూరాల డాం లో వ్యవసాయానికి సంబంధించి తగినంత నీరు లేకపోవడం వల్ల నీటిని వదలడం కుదరదు అని వ్యవసాయ కార్యాలయాలకు లేఖలు పంపారని తెలిపారు. జూరాల డ్యామ్ లో ఉన్నటువంటి నీటిని మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి అవసరాల నిమిత్తం పట్టణాలకు గ్రామాలకు సరఫరా చేయడం జరుగుతుందని కావున రూరల్ ఆయకట్టు రైతులు కాలువల కింద ఎలాంటి పంటలను సాగు చేసుకోవద్దని తెలిపారు. కాబట్టి చిన్నంబావి మండల రైతాంగం జూరాల కింద ఉన్నటువంటి రైతులు ఎలాంటి పంటలు వేసుకోరాదు.